



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 192

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 9 డిసెంబరు 2023


## 'ప్రజాదర్బార్' ప్రారంభం : అర్జీలు స్వీకరించిన సీఎం రేవంత్ రెడ్డి







**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాదర్బార్ ను ప్రారంభించారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని జ్యోతి బాపూలే ప్రజాభవన్ వద్దకు వచ్చిన ప్రజల నుంచి అర్జీలను ఆయన స్వీకరించారు. క్యూలైన్లలో ఉన్న ప్రజల నుంచి వినతిపత్రాలను సీఎం స్వీకరించి పరిశీలించారు. వారి సమ-స్యలను రేవంత్ అడిగి తెలుసుకు న్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం నుంచి ప్రజాదర్బార్ ను ప్రారం భించనున్నట్లు గురువారం తన ప్రమాణ స్వీకారం అనంతరం సీఎం రేవంత్ ప్రకటించారు. దీంతో శుక్రవారం పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడికి చేరుకున్నారు. ప్రజాభవన్ వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లో ప్రజల అర్జీల వివరాలను అధికారులు నమోదు చేసుకున్నారు. ఆ తర్వా త క్యూలైన్లలో వారిని లోపలికి పంపారు. మధ్యాహ్నం 12 గంటలకు సీఎం సచివాలయానికి వెళ్లి విద్యుత్‌శాఖపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి అధికార నివాస మైన మహాత్మా జ్యోతిభా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. మొదటగా దివ్యాంగులకు ప్రాధాన్యం ఇచ్చి వారి సమ స్యలను స్వయంగా అడిగి తెలుసుకుని వినతులను స్వీకరించారు. ప్రజా దర్బార్ వేదికకు వివిధ సమ-స్యలపై విన్నవించుటకు పెద్ద ఎత్తున వచ్చిన ప్రజల విజ్ఞాపనలు ముఖ్యమంత్రి స్వీకరించి, వారి సమస్యలను క్షుణ్ణం గా తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి అనసూయ (సీతక్క) ఉన్నారు. ము ఖ్యమంత్రి అత్యవసర సమావేశం నిమిత్తం సెక్రటేరియట్ బయలుదేరా రు. అనంతరం ప్రజా దర్బార్ కు వివిధ సమస్యల పరిష్కారానికై వచ్చిన ప్రతిఒక్కరి నుండి మంత్రి సీతక్క విజ్ఞాపనలు స్వీకరించారు. ప్రజాదర్బార్ నిర్వహణకు ప్రభుత్వం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి కార్యాలయం మ-ఖ్యకార్యదర్శి శేషాద్రి, డీజీపీ రవిగుప్తా, జలండలి ఎం.డి. దాన కిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, ముషార్రాఫ్ తదితర అధికారులు ప్రజాదర్బార్ నిర్వహణను సమన్వయం చేశారు. గ్రీవెన్స్ రిజిస్ట్రేషన్ లకు 15 డేస్కులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ప్రతి విజ్ఞాపన పత్రాన్ని ఆన్ లైన్ ఎంట్రీ చేసి, ప్రతి విజ్ఞాపన కు ప్రత్యేక గ్రీవెన్స్ నెంబర్ ఇచ్చి, ప్రింటెడ్ ఎకనాలెడ్జిమెంట్ ఇవ్వడం, పిటిషన్ దారులకు ఎస్ఎంఎస్ ద్వారా కూడా ఎకనాలెడ్జిమెంట్ పంపేవిధంగా ఏర్పాటు చేశారు. ప్రజా దర్బార్ లోపల ప్రజలు కూర్చోవడానికి 320 సీట్లను ఏర్పాటు చేశారు. బయట కూడా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఎండ నుంచి రక్షణకై క్యూ లైన్ల పైన నీడను కల్పించారు. ద్వారాల వద్ద నిలుచున్న వారికి , ప్రజా దర్బార్ లోకి వచ్చిన ప్రజలకు తాగునీటి వసతి, ఇతర మౌలిక సదు పాయాలను కల్పించారు. హైదరాబాద్ నగరం నుండే కాకుండా వివిధ జిల్లాల నుంచి విజ్ఞాపనలతో వచ్చిన ప్రజలతో ప్రజాదర్బార్ కిక్కిరిసింది




## పంట నష్టపోయిన ప్రతి రైతుని ఆదుకుంటా

### సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

- తుపాను ప్రభావిత తిరుపతి, బాపట్ల జిల్లాల్లో సీఎం వైఎస్ జగన్ క్షేత్రస్థాయి పర్యటన









**తిరుపతి / బాపట్ల,కలంకౌంటర్ :** తుపాను ప్రభావిత ప్రాంతాల పర్యటనకు బయలుదేరిన సీఎం వైఎస్ జగన్ ముందుగా తిరుపతి చేరుకున్నారు, అక్కడినుంచి హెలికాప్టర్ ఏరియల్ వ్యూలో తుపాను నష్టంపై తిరుపతి జిల్లా కలెక్టర్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు, కోట మండలం విద్యానగర్ కు చేరుకున్న సీఎంకు అక్కడి సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు, విద్యానగర్ హెలీప్యాడ్ నుంచి నేరుగా బాలిరెడ్డిపాళెం-గంగన్నపాళెం మధ్యలో స్వర్ణముఖి నదికి గండిపడిన ప్రాంతాలను పరిశీలించారు, నష్టపోయి-న పంటలను పరిశీలించారు, రైతుల ఆవేదనను స్వయంగా విని చలించిపోయారు, అక్కడి నుంచి బాలిరెడ్డిపాళెం చేరుకుని తుపాను బాధితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. అందరితో మాట్లాడి వారి సమస్యలు విన్న అనంతరం హెలీప్యాడ్ కు వెళుతూ కూడా మార్గమధ్యంలో పంట నష్టాన్ని పరిశీలించారు. నష్టపోయిన అన్నదాతలకు ఓదార్పునిచ్చారు. అనంతరం సీఎం జగన్ ఏమన్నారంటే... ఈ ప్రాంతంలో కురిసిన వర్షాలు, జిల్లాలో మొత్తం యావరేజ్తో పోల్చుకుంటే కూడా అందులో సగం ఈ నాలుగైదు రోజుల్లోనే కురిశాయి. దాదాపు 40-60 సెంటీమీటర్ల వర్షం వచ్చిన పరిస్థితులు. మనందరికీ జరిగిన నష్టం, వచ్చిన కష్టం ఎవరైనా చెప్పడానికి కూడా సాధ్యపడనంత బాధ కలిగించే అంశాలే. దాదాపు ఈ ప్రాంతంలో 92 రిలీఫ్ క్యాంపులను పెట్టాం. 8,364 మందిని రిలీఫ్ క్యాంపులకు షిఫ్ట్ చేయడం జరిగింది. దాదాపు 60 వేల మందికి పైచిలుకు, వారికి రేషన్ బియ్యం 25 కేజీలు, కందిపప్పు, పామాయిల్ లీటరు, కేజీ ఆనియన్లు, బంగాళాదుంపలు.. ఇవన్నీ ఇవ్వడం జరిగిందని సీఎం జగన్ పేర్కొన్నారు.

**సచివాలయం, వాలంటీర్ వ్యవస్థతో ఎంతో మేలు..** ఏ రాష్ట్రంలో లేని వ్యవస్థ మన రాష్ట్రంలో ఒకటి ఉంది. అది వాలంటీర్ వ్యవస్థ, సచివాలయం వ్యవస్థ. ఈ వ్యవస్థ వల్ల ఎవరికి ఎక్కడ ఏ నష్టం జరిగినా ఎవరూ కంగారు పడాల్సిన పని లేదు. అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రతి ఒక్కరికీ భరోసా ఇస్తూ చెబుతున్నా. ఏ ఒక్కరికీ నష్టం జరగదు. నాకు నష్టం జరిగినా ఎదుటివాడికి వచ్చింది, నాకు రాలేదని అనుకోవాల్సిన పని లేదు. ప్రతి ఒక్కరికీ మంచి జరిగించే కార్యక్రమం జరుగుతుంది. డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. 62 వేల కుటుంబాలకు రేషన్ డిస్ట్రిబ్యూషన్ కిట్లు పంపిణీ చేస్తున్నాం. ప్రతి ఇంటికీ రూ.2,500 డబ్బులు ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది. దాని వల్ల మీ ఇళ్లలో నీళు వచ్చిన వారికి, సామాన్లకు నష్టం జరిగిన వారికి, ఇబ్బందులు పడిన పరిస్థితుల్లో ఈ డబ్బుతో కాస్తో కూస్తో ఉపశమనం కలుగుతుంది. ఈరోజు మొదలు పెడితే మరో నాలుగు రోజుల్లో ప్రతి ఇంటికీ వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది వచ్చి ప్రతి ఇంట్లోనూ రూ.2,500 డబ్బులిచ్చే కార్యక్రమాలు చేసుకుంటూ పోతారు.

**రైతులను ఆదుకుంటా..** పంట నష్టపోయిన పరిస్థితుల్లో ఏ ఒక్కరు ఉన్నా భయపడాల్సిన, బాధపడాల్సిన అవసరం లేదు. ఈ జిల్లాల్లో స్టాండింగ్ క్రాప్ లేదు కాబట్టి కాస్తో కూస్తో ఉపశమనం. ఎవరెవరు పంట వేశారో, నష్టపోయారో 80 శాతం సబ్సిడీతో సీడ్ ఇచ్చే కార్యక్రమం చేస్తాం. నాలుగైదు రోజుల్లో అన్నీ దగ్గరుండి కలెక్టర్లు పూర్తి చేశారు.. కరెంటు చాలా ఫాస్ట్గా రీస్టోర్ చేశారు. యంత్రాంగం అంతా ఇక్కడే పని చేస్తున్నారు. రెట్టించిన వేగంతో పని చేస్తున్నారు. టీమ్స్ ను మొబిలైజ్ చేస్తున్నారు. చాలా ప్రాంతాల్లో కరెంటు రీస్టోర్ అయ్యింది. కొన్ని కాలనీల్లో రీస్టోర్ కాని పరిస్థితి ఉంటే అవన్నీ డీటెయిల్స్ తీసుకోవాలని

- 2లో



## అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**మోపిదేవి,కలంకౌంటర్ :** మండల పరిధిలోని కప్తానిపాలెం వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేశారు.. శుక్రవారం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, జనసేన నాయకులు గుడివాక శేషుబాబు, పోషాడపు రత్న గోపాల్, సిపిఎం నాయకులు బాబురావు ఆధ్వర్యంలో ఇటీవల తుఫాను కారణంగా దెబ్బతిన్న వరి పంట నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. తొలుత కప్తానిపాలెంలో రైతు వరి పంటను దమ్ము చేసిన పొలాన్ని అఖిలపక్ష నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ విజయవాడలో ఈ ప్రజా సమస్యలపై తుఫాను సమస్యల పైన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామని సిపిఐ నాయకులు బాబురావు తెలిపారు. తుఫాను వచ్చిన ముఖ్యమంత్రి పట్టించుకోవడంలేదని ఇంకా ఎమ్మెల్యే మాత్రం ఏ విధంగా పట్టించుకుంటాడని సిపిఐ నాయకులు తెలిపారు. తుఫాన్లు ఎప్పుడొచ్చినా దివిసీమకు భారీ నష్టం కలుగుతుందని గతంలో ఏ ముఖ్యమంత్రి అయినా క్షేత్రస్థాయిలో పరిశీలించే వారిని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చిన వారు రైతులకు ధైర్యం చెప్పి నష్టపరిహారం ఇచ్చేవారని కానీ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి కి పరిమితమయ్యారని అన్నారు. రైతులకు నష్టపరిహారం అందించాలని నినాదాలు చేశారు.

## కూరగాయల పంటలను పరిశీలించిన మండలి





**మోపిదేవి,కలంకౌంటర్ :** జిల్లాకు కూరగాయలు అందించే మోపిదేవి మండలానికి కలిగిన నష్టం భర్తీ చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ డిమాండ్ చేశారు. మోపిదేవి మండలం కోసూరువారిపాలెం, పరిసర గ్రామాల్లో కూరగాయల తోటలకు కలిగిన నష్టం పరిశీలించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యానవన తోటల రైతులకు వైసీపీ ప్రభుత్వం సహాయం చేయట్లేదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఎకరాకు రూ.20 వేలు సహాయం చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ళలో ఒకసారి కూడా పరిహారం ఇవ్వలేదన్నారు. ఉద్యానవన శాఖ అధికారులు ఆదుకోవటంలో విఫలమయ్యారన్నారు. అరటి తోటలు పడిపోయి గెలలు పాడైపోయాయన్నారు. చిక్కుడు, టమాటా తోటలు నాశనం అయ్యాయన్నారు. కనీసం ఎమ్మెల్యే ఇక్కడి రైతులను పలకరించలేదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శీలం శ్రీరాములు, మండల పార్టీ అధ్యక్షులు నడుకుదుటి జనార్దన్ రావు, మండల కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, రావి నాగేశ్వరరావు మరియు రైతులు పాల్గొన్నారు

## రఘురాజు తిరుపతి పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్సీ తూమాటి



**కందుకూరు,కలంకౌంటర్ :** జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో, జగనే కావాలి - జగనే రావాలి అనే నినాదంతో విజయనగరం జిల్లా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు విజయనగరం జిల్లాలోని శృంగవరపుకోట నుండి తిరుపతి వరకు పాదయాత్ర చేస్తున్నారు. ఈ పాదయాత్ర శుక్రవారం నాటికి ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కందుకూరు నియోజకవర్గానికి చేరినది. ఈ సందర్భముగా ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన మండలి సభ్యులు తూమాటి మాధవరావు ఇతర గ్రామ, మండల స్థాయి నాయకులు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు శ్రీ జనార్ధన స్వామి ఆలయ నూతన కళ్యాణమండపం నందు బొమ్మిశెట్టి శ్రీనివాసులు పద్మావతి దంపతుల కుమారుడు సాయి నరసింహం , ప్రియాంక వివాహ రిసెప్షన్ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేయకున్నా నన్ను జైలులో పెట్టి క్షోభకు గురిచేశారు

**● వైసీపీ ప్రభుత్వం తప్పు చేస్తే విమర్శించకూడదా? ● ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపితే జైలులో పెడుతున్నారు ● టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు**

**బాపట్ల / గుంటూరు,కలంకౌంటర్ :** 45 ఏళ్లుగా తాను ఒక్క తప్పు కూడా చేయలేదు.. ఏ తప్పు చేయకున్నా తనను జైలులో పెట్టి క్షోభకు గురిచేశారని టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం తప్పు చేస్తే విమర్శించకూడదా?. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపితే జైలులో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి అన్నదాతలకు భరోసా ఇవ్వడానికి టీడీపీ అధినేత చంద్రబాబు గుంటూరు, బాపట్ల, పాత ప్రకాశం జిల్లాల్లో శుక్ర, శనివారాలు పర్యటించనున్నారు. ఇందులో భాగంగా చంద్రబాబు శుక్రవారం గుంటూరు జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచాంగ్ తుపానుతో రైతులకు తీవ్ర నష్టం వచ్చిందని, చేతికి పంట వచ్చే సమయంలో తుపాను వచ్చి నష్టం మిగిల్చిందని అన్నారు. ప్రభుత్వం ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టలేదని చంద్రబాబు విమర్శించారు. ముందు జాగ్రత్త చర్యలు లేకనే రైతులకు తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. డ్రైనేజీల్లో పూడిక తీయకపోవడంతోనే పొలాల్లోకి మురికి నీరు చేరిందని, ప్రభుత్వ అధికారులు ఎవరూ ఇంకా రాలేదని దుయ్యబట్టారు. తుపానుతో నష్టపోయిన ప్రాంతాల్లో కాకుండా సీఎం ఎక్కడో పర్యటిస్తున్నారని విమర్శించారు.



ఇప్పటివరకూ ఒక్క రూపాయి కూడా పరిహారం అందలేదని, తుపాను వల్ల రైతులకు ఎకరాకు సుమారు రూ.50 వేలు నష్టపోయారని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ క్రమంలో కొంతమంది 'జగన్ పోవాలి.. బాబు రావాలి' అంటూ నినాదాలు చేశారు.

# మరో ప్రతిష్టాత్మక క్రీడోత్సవాలకు వేదికకానున్న విజయవాడ

**● ఈ నెల 12 నుంచి 16 వరకు అండర్-19 జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంటు ● టోర్నీ విజయవంతానికి అధికారులు సమన్వయంతో కృషిచేయాలి ● ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**



**స్పోర్ట్స్ ప్రతినిధి,కలంకౌంటర్ :** విజయవాడ నగరం మరో ప్రతిష్టాత్మక క్రీడోత్సవాలకు వేదిక కానుందని..ఈ నెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అండర్-19 జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంటు-2023 జరగనుందని.. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి టోర్నీ విజయవంతానికి కృషిచేయాలని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. 67వ ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో అండర్-19 (బాలురు, బాలికలు) బ్యాడ్మింటన్ జాతీయ టోర్నమెంటుకు విజయవాడ ఆతిథ్యమివ్వనున్న నేపథ్యంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధ్యక్షతన శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జాతీయ టోర్నమెంటుకు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు సీబీఎస్ఈ, కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయ, ఐసీఎస్ఈ పాఠశాలల నుంచి దాదాపు 500 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొననున్నట్లు వివరించారు. అదే విధంగా 200 మంది వరకు కోచ్ మేనేజర్లు, 50 మంది టెక్నికల్ ఆఫీసర్లు తదితరులు రానున్నట్లు తెలిపారు. అందువల్ల వీరందరికీ భోజనం, వసతికి సరైన ఏర్పాట్లు చేయాలన్నారు. పోటీలు జరగనున్న పటమటలోని సీఆర్ఎంసీ ఇండోర్ స్టేడియంలో తాగునీరు, భోజనం తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పోటీలు జరగనున్నాయని.. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు వారి వారి ఆహారపు అలవాట్లను దృష్టికొని భోజన ఏర్పాట్లు చేయాలని ఆంధ్రా ప్రత్యేక రుచులను కూడా జతచేయాలని సూచించారు. పారిశుద్ధ్యంతో పాటు మరుగుదొడ్ల పరిశుభ్రతపైనా ప్రధానంగా దృష్టిసారించాలన్నారు. ఫిజియో థెరపిస్టుతో పాటు అవసరమైన వైద్య సహాయ సిబ్బందితో శిబిరాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. సిద్దార్ధ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడామైదానంలో జరగనున్న ప్రారంభోత్సవ వేడుకలకు గౌరవ మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి క్రీడారంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి.. ఆయా కమిటీలతో ఏర్పాట్లు సవ్యంగా జరిగేలా చూసి టోర్నీ విజయవంతానికి కృషిచేయాలని కలెక్టర్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. సమావేశంలో టోర్నీ కన్వీనర్ సి.శివ సత్యనారాయణరెడ్డి, పీబీ సిద్దార్ధ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ వెంకటేశ్వర్లు, టోర్నీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.రవికాంత, జేఎల్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) కేవీ నారాయణతో పాటు విద్యుత్, వైద్య ఆరోగ్యం, మునిసిపల్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.

# రాష్ట్ర స్థాయి ప్రథమ మహా సభను విజయవంతం చేయాల్సిన భాధ్యత ప్రతి ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి ఉంది


**● బొప్పరాజు & సుమన్ ● డిసెంబర్ 10న ఆదివారం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రథమ మహాసభ**

**● ఏపీజేఏసీ అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు, స్టేట్ సెక్రెటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే.సుమన్ రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పిలుపు.**



**విజయవాడ (రెవెన్యూ భవన్),కలంకౌంటర్ :** ఏపీ జెఎసి అమరావతి అనుబంధంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 10వ తేదీన విజయవాడ జింఖానా గ్రౌండ్స్, గాంధీనగర్ లో రాష్ట్రస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రథమ మహాసభ జరుగుతుందని ఈ మహాసభకు రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ విచ్చేసి ఐక్యత చూపుతూ జయప్రదం చేయాలని ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్రప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదర రావు, పిలుపునిచ్చారు . మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం రెవెన్యూ భవన్లో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ కే సుమన్, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. మీడియాను ఉద్దేశించి ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఏకం చేసి ఒక సంఘంగా ఏర్పాటు చేయాలని ఏపీ జెఏసి అమరావతి అనుబంధంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ వారు 26 జిల్లాల్లో జిల్లా కమిటీలను పూర్తిచేసి డిసెంబర్ 10వ తేదీన రాష్ట్ర కమిటీ ఎన్నికతో పాటు అదే రోజు రాష్ట్ర స్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రథమ మహాసభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఔట్ సోర్సింగు ఉద్యోగుల రాష్ట్ర స్థాయి ప్రథమ మహా సభను విజయవంతం చేయాల్సిన భాధ్యత ప్రతి ఒక్క ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి ఉందని తెలిపారు. ఈసమావేశంలో పలిశెట్టి దామోదరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపిజెఏసి అమరావతి రాష్ట్రనాయకులు వి.వి.మురళికృష్ణనాయుడు, బి.కిశోర్ ,ఏ.సాంబశివరావు,వై.శ్రీనివాసరావు తోపాటు కాంట్రాక్టు %డ% ఔట్ సోర్సింగు ఉద్యోగుల అసోషియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లం నంరేష్,బానంజీరావు,అనీల్,వందం,గుంరంనాధ్,శ్యావ్ం ప్రసాద్,విలియమ్,దీఫక్ తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ అంకమ్మ తల్లి కి వైభవంగా అభిషేకం పల్లకి సేవ



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు గ్రామ దేవత, ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి ప్రతి శుక్రవారం నిర్వహించే పంచామృత అభిషేకం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసం, శుక్రవారం ఏకాదశి రోజున అమ్మవారికి పంచామృతాలతో, పసుపు, కుంకుమ, గంధం, విభూదిలతో కన్నుల పండుగ గా అమ్మవారి అభిషేకం జరిగింది. అభిషేకానంతరం అమ్మవారిని నైనానందకరంగా అలంకరించారు. అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం అమ్మవారి పల్లకి సేవ, మేళ తాళాలతో, చిన్నారుల కోలాటాలతో వైభవంగా జరిగింది. జై అంకమ్మ తల్లి నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్ మ్రోగింది. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన ప్రతి రైతుని ఆదుకుంటా

**సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**







(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కలెక్టర్లు వాలంటీర్ల ద్వారా రీస్టోర్ అయ్యిందా అనే డీటెయిల్స్ తీసుకొని ప్రతి ఒక్కరికీ ఆ సమస్య లేకుండా చేస్తారు. ఇక్కడికి రాకముందు స్వర్ణముఖిలో జరిగిన బ్రీచ్ కారణంగా ఎలాంటి నష్టం జరిగిందో చూశాను. దానికి పర్మినెంట్ సొల్యూషన్ వెతకాలని చెప్పాను. హైలెవల్ బ్రిడ్జి కడితే బాగుంటుందని చెప్పారు. దాని కోసం రూ.30 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. హైలెవల్ బ్రిడ్జిని శాంక్షన్ చేస్తున్నా. ఈ ప్రభుత్వం మీది అన్నది గుర్తు పెట్టుకోండి. ఈ ప్రభుత్వంలో ఏ ఒక్కరికైనా మంచే జరుగుతుంది తప్ప.. చెడు అనేది ఎప్పుడూ జరగదు. ఏ చిన్న సమస్య అయినా, వాళ్లకు రావాల్సింది రాని పరిస్థితి ఎక్కడైనా ఎవరికైనా ఉందంటే జగనన్నకు చెబుదాం 1902కు ఫోన్ కొట్టండి.. నా ఆఫీస్కే ఫోన్ వస్తుంది. అందరికీ అందించే కార్యక్రమం కలెక్టర్ బాధ్యతలు తీసుకుంటారు అని సీఎం జగన్ స్పష్టం చేశారు.

## ఇంటింటికి రేషన్ ఇచ్చేలా అధికారులు చర్య తీసుకోవాలని కొండేపి ప్రజలు



**కొండేపి, కలంకౌంటర్ :** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి రేషన్ పథకం కొండపిలో తెల్ల రేషన్ కార్డుదారులకి అందని ద్రాక్షలా మిగిలిపోయింది. ప్రతి నెల ఒకటో తారీకు నుంచి 10వ తారీఖు లోపు. ప్రతి ఇంటికి డోర్ డెలివరీ ఇవ్వాల్సిన రేషన్ సరుకులు టైము, వేళా పాళా లేకుండా ఒక బజారు రోడ్డు మీద రేషన్ వ్యాన్ ఆపి. బజార్ మొత్తానికి ఒకే చోట ఇస్తున్నారు. తెల్ల రేషన్ కార్డు దారులు మా ఇంటి బజారుకు రావట్లేదని ఆటో వాళ్ళని అడిగితే మేము వచ్చినప్పుడు మీరు ఉండట్లేదు. మీకోసం మీ ఇంటికి రావాలా? అని ఎదురు తిరిగి ప్రశ్నిస్తున్నారు. కొండపీ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదురుగా రాత్రి ఎనిమిది గంటలప్పుడు. ఒక బజార్. రేషన్ కార్డు దారులు. మొత్తానికి సంబంధించి. లబ్ధిదారులకు.ఒకే చోట రేషన్ ఇవ్వటం. ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. అధికారులు స్పందించి. ఇంటింటికి తిరిగి రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని కొండపి గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రభుత్వానికి రైతులంటే చిన్నచూపు

**● బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి**



**ఏలూరు,కలంకౌంటర్ :** ఏపీలో రైతు భరోసా కేంద్రాలు నామమాత్రంగా తయారయ్యాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆరోపించారు. ఏలూరు జిల్లా భీమడోలు, ఉంగుటూరు మండలాల్లో ఆమె పర్యటించారు. తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులను అడిగి పంట నష్టానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులన్నా, వ్యవసాయమన్నా చిన్నచూపు ఉందని ఆక్షేపించారు.

# జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో వెలంపల్లి







**విజయవాడ,కలంకౌంటర్** : స్థానిక 39,46,51 డివిజన్ లలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో పాల్గొన్న ఎం ఎల్ ఏ వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు

# వేమవరం శ్రీ కొండలమ్మ వారి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరిగిన కార్తీక లక్ష దీపోత్సవ పూజలు...



**గుడివాడ,కలంకౌంటర్** : కార్తీక మాసోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రసిద్ధిగాంచిన గుడ్లవల్లేరు మండలం వేమవరంలోని శ్రీ కొండలమ్మ వారి దేవస్థానంలో కార్తీక లక్ష దీపోత్సవ పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. గుడివాడకు చెందిన భక్తులు ఇంటి రాము, శ్రీదేవి దంపతులు, మరియు కొండాల అమ్మవారి భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన దీపోత్సవ పూజల్లో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. శివలింగం, ఓం, స్వస్తిక్, తదితర రూపాలతో అలంకరించిన దీపాలను మహిళా భక్తులు వెలిగిస్తూ దీపోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం గత ఐదేళ్లుగా లక్ష దీపోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని భక్తుడు గోపి తెలిపారు. తమకు సహకరించిన దేవదయ శాఖ అధికారులకు భక్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

# పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం




**హైదరాబాద్,కలంకౌంటర్** : తెలంగాణలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్ర వ్యాప్తంగా మహాలక్ష్మి పథకం అమల్లోకి రానుంది. శనివారం మధ్యాహ్నం నుంచి రాష్ట్రంలో బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించ వచ్చని తెలిపింది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకం ఒకటి. అయితే, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా ప్రయాణికుల ఛార్జి మొత్తాన్ని ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనుంది. స్థానికత గుర్తింపు కార్డు చూపించి ప్రయాణించవచ్చు. ఆర్టీసీ ఎండీ రాష్ట్రంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణం పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు. "మహాలక్ష్మి పథకానికి సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు అసెంబ్లీ ప్రాంగణం నుంచి ఈ పథకం ప్రారంభిస్తాం. మహిళా మంత్రులు, సీఎస్, ఎమ్మెల్యేలు, మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రజా రవాణా వ్యవస్థలో చరిత్రాత్మక నిర్ణయం ఇది. ఈ పథకం ద్వారా ప్రజా రవాణాకు మేలు జరుగుతుంది. మహిళా సాధికారతకు దోహద పడుతుంది. కొవిడ్ తర్వాత దేశ వ్యాప్తంగా ప్రైవేటు వాహనాల సంఖ్య పెరిగింది. దీని వల్ల ఆర్టీసీపై తీవ్ర ప్రభావం పడింది. పెరుగుతున్న వాహనాల వల్ల రోడ్డు ప్రమాదాలు, కాలష్యం పెరుగుతోంది. ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల మహిళలకు రక్షణ ఉంటుంది. ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఏదో ఒక స్థానికత ధ్రువీకరణ గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. ప్రయాణ సమయంలో మహిళా ప్రయాణికులకు జీరో టికెట్ ఇస్తాం. 5, 6 రోజుల తర్వాత ఎలక్ట్రానిక్ మిషన్ ద్వారా జీరో టికెట్ ప్రింటింగ్ చేస్తాం. కొన్ని రోజులు గడిచిన తర్వాత దీనిపై సమీక్షించి ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతాం. ప్రస్తుతం 7,200 సర్వీసులను మహాలక్ష్మి పథకం కోసం ఉపయోగిస్తాం" అని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు.

# బాపట్ల ప్రజలకు దగ్గరవుతున్న మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి

● తుఫాను పుణ్యమా అంటూ



**పిట్టలవాని పాలెం( బాపట్ల జిల్లా),కలంకౌంటర్** : బాపట్ల నియోజకవర్గం అంటేనే రాజకీయానికి పెట్టింది పేరు. అందులోనూ ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఎంపిక అంటేనే కత్తి మీద సాము లాంటిది . ప్రస్తుతం బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో శ్రీనివాసరెడ్డి రూపంలో మిచోంగ్ తుఫాను రూపంలో బాపట్ల కు రానుంది. ప్రస్తుతం పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న వేగేసిన రైతుల కోసం ఎన్నో సంవత్సరాలుగా వ్యయ, ప్రయాసలు ఓర్చి కష్టిస్తున్నరు. శ్రీనివాసరెడ్డి ఒకపక్క చంద్రబాబు నాయుడుకు అత్యంత దగ్గరగా ఉంటూ టిడిపి పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే రైతులు పరామర్శకు రాష్ట్రస్థాయి-ంలో శ్రీనివాసరెడ్డిని వెంటపెట్టుకొని చంద్రబాబు నాయుడు అనేక పర్యటనలు చేస్తున్నారు. దీనిలో భాగంగా బాపట్ల సంబంధించి టీడీపీ అభ్యర్థి గా శ్రీనివాస్ రెడ్డి కూడా తెలుగుదేశం పార్టీకి అర్జీ పెట్టుకొని ఉన్నారు. ఎస్సీలు ,రెడ్డి సామాజిక వర్గం అధికంగా ఉన్న బాపట్లలో అధికార పార్టీకి కళ్లెం వేయాలంటే శ్రీనివాసరెడ్డి సమర్థుడని టిడిపి హై కమాండ్ ఆలోచనలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. టిడిపి పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన వారికి ప్రతిఫలం ఏ రూపంలో వస్తుందో ఎవరు ఊహించలేరని విశ్లేషకులు చెప్తున్నారు. కష్టకాలంలో పార్టీని ఆదుకున్న వేగేసినకు టిడిపి సముచిత స్థానం కల్పిస్తుంది అంటూ ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి .ఏదిఏమైనా బాపట్ల నియోజకవర్గం మొట్టమొదటిసారిగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతో శ్రీనివాసరెడ్డి రావడం నియోజకవర్గం లోనే చర్చనీయాంశంగా మారింది. ఎన్నిక లు సమీపిస్తున్న వేళ అభ్యర్థి మార్పుపై బాపట్ల నియోజకవర్గం లో తీవ్ర ఉత్కంఠ రేపు తుంది. శ్రీనివాసరెడ్డి రాక ఎంతోమంది నాయకులకు వారి కలయికకు సదవకాశంగా ఉండొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి శిద్దా, టీటీడీ పాలకమండలి సభ్యులు సుధీర్







**ఒంగోలు, కలంకౌంటర్** : ఒంగోలు ముంగమూరు రోడ్ జడ్పీ కాలనీ లో జరిగిన పల్లపోతు వెంకట నారాయణ, వెంకట సుబ్బారావమ్మ దంపతుల నూతన గృహప్రవేశ వేడుకలకు హాజరై పల్లపోతు వెంకట నారాయణ దంపతులకు శుభాకాంక్షలు తెలియచేసిన రాష్ట్ర మాజీమంత్రి వర్యులు శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు.టిటిడి పాలక మండల సభ్యులు శిద్దా సుధీర్ కుమార్, శృతి దంపతులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# కళాశాల ముఖద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

● మర్రిపూడి సోదరులను అభినందించిన ఎమ్మెల్యే





**కందుకూరు,కలంకౌంటర్** : పట్టణంలోని టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు శ్రీ చక్ర బజాజ్,ఆదిత్య గ్రాండ్ రెస్టారెంట్ అధినేతలు మర్రిపూడి శ్రీనివాసులు,ప్రసాద్ లు వారి తల్లిదండ్రులు మర్రిపూడి పోతురాజు, పున్నమ్మ జ్ఞాపకార్థం ముఖద్వారాన్ని సొంత నిధులతో నిర్మించారు.శుక్రవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలు గా టి ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రహరీ గోడ సరిగా లేక కళాశాల మైదానంలో కొన్ని ఇబ్బందులు జరుగుతున్న సమయంలో కళాశాల ప్రహరీ గోడ నిర్మించు కోవటం శుభ పరిణామం అని అన్నారు. టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కు వెళ్లే ముఖ ద్వారం వద్ద మర్రిపూడి శ్రీనివాసులు బ్రదర్స్ సుందరంగా ముఖద్వారాన్ని సొంత నిధులతో తీర్చిదిద్దారని, ఇలాంటి మంచి కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కళాశాలలో పనిచేసిన, పనిచేస్తున్న,ఉపాధ్యాయులు కళాశాల అభివృద్ధికి కృషి చేయడం శుభ పరిణామం అని అన్నారు. కళాశాల లో పనిచేస్తున్న పీడీ తన సొంత నిధులతో ఆడిటోరియం, బాస్కెట్బాల్ కోర్టుని నిర్మించారని వారిని ఆదర్శంగా తీసుకొవాలని అన్నారు. ఈ సందర్భంగా దాతలైన మర్రిపూడి శ్రీనివాసులు, ప్రసాద్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాగే మర్రిపూడి బ్రదర్స్ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఎమ్మెల్యే మహిదర్ రెడ్డి అన్నారు.

# విధులు బహిష్కరించిన న్యాయవాదులు




**కందుకూరు,కలంకౌంటర్** : కందుకూరు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గత సోమవారం నుండి శుక్రవారం వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు అమలులోనికి తీసుకొనివచ్చిన ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టమును రద్దు చేయవలెనని కోరుతూ కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎం మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక చట్టం ను నిరసిస్తూ న్యాయస్థానాల ముఖద్వారం వద్ద కందుకూరు న్యాయవాదులందరూ నిరసన చేస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టం వలన సామాన్య ప్రజానీకం తమ యొక్క భూములను,ఆస్థులను కోల్పోవుదురు. అంతేకాక ప్రజల యొక్క ఆస్థులకు సంబంధించి వివాదములు ఏర్పడినచో న్యాయస్థానంలనందు కేసులు దాఖలు చేసుకొని పరిష్కారం చేసుకొనే అధికారంను తొలగించి రెవెన్యూ అధికారులకు మాత్రమే అవకాశం కల్పించుట వలన ప్రజల యొక్క వ్యక్తి గత ఆస్థులకు సంబంధించి భద్రత లేకుండా, భూ కబ్జా దారులకు అవకాశం కల్పిస్తుంది. సదరు చట్టం రాజ్యంగ విరుద్ధమై, సహజ న్యాయ సూత్రములకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చీకటి చట్టమును తీసుకొనిరావడం చాలా దుర్మార్గమని న్యాయవాద సంఘ అధ్యక్షులైన మల్లిఖార్జునరావు తెలియజేసినారు. సదరు ప్రజా వ్యతిరేక చీకటి చట్టంను గురించి ప్రజలలోకి విస్తృతంగా తీసుకొనిపోవలనే ఉద్దేశ్యంతో న్యాయవాద సంఘం కర పత్రంను కూడా విడుదల చేయడమైనది. సదరు ప్రజావ్యతిరేక చట్టంను ప్రజానికం లోనికి తీసుకొని వెళ్ళుటకు ఒక జాయింట్ యాక్షన్ కమిటీనీ కూడా ఏర్పాటు చేయడమైనదని తెలియజేయడమైనది. పై కార్యక్రమంలో న్యాయ సంఘ జనరల్ సెక్రటరీ యస్. పవన్ కుమార్, సీనియర్ న్యాయవాదులు బి. క్రిష్టయ్య చౌదరి, కె.వి. లక్ష్మీ నారాయణ, బి.వి. మురళి క్రిష్ణ, పెట్లూరి మురళి, యస్.శ్రీనివాసులునాయుడు, బి. వెంకటేశ్వర్లు, సి. హెచ్. హరిక్రిష్ణ, టి తిరుమలరావు, పి. సంపత్ కుమార్, బొందు రోశయ్య, వి. శ్రీధర్ నాయుడు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయి నుంచీ సమన్వయంతో పని చేద్దాం...పాలనలోకి వద్దాం

● విశాఖ నగర, విశాఖ రూరల్ జిల్లా నాయకుల సమావేశంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్





**విశాఖపట్నం,కలంకౌంటర్** : వైసీపీ నాయకులు, పాలకుల వేధింపులతో సతమతమవ్వని వర్గమంటూ ఏదీ లేదు.. శాంతిభద్రతలు క్షీణించాయి.. యువతకు, మహిళలకు భరోసా లేదు. ప్రజల పక్షాన చేస్తున్న పోరాటాలు, కష్టంలో ఉన్నప్పుడు స్పందించిన విధానం కచ్చితంగా మనల్ని నిలబెట్టాయని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీతో సమన్వయం చేసుకొంటూ క్షేత్ర స్థాయిలో బలంగా పని చేయాల్సిన తరుణమిది అన్నారు. ఉన్న సమయం కేవలం మూడు నెలలు మాత్రమే. ఓటర్ల జాబితా పర్యవేక్షణ, కొత్త ఓటర్ల నమోదు నుంచి ఓటర్లను పోలింగ్ బూత్ వరకూ తీసుకువెళ్లడంలో ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలి అని తెలిపారు. విశాఖ నగర, విశాఖ రూరల్ జిల్లా నాయకులు, పి.ఏ.సి సభ్యులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, అసెంబ్లీ బాధ్యులు, వీర మహిళ ప్రాంతీయ సమన్వయకర్తలతో శుక్రవారం ఉదయం విశాఖపట్నంలో సమావేశం అయ్యారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ పార్టీ నేతలకు తదుపరి కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, మన యువత భవిష్యత్తు కోసం తీసుకున్న కీలక నిర్ణయానికి అందరి మద్దతు ఉంది. మన ఓటు శాతం ఎంతో పెరిగింది. ఒంటరిగా పోటీ చేస్తే మెరుగైన స్థానాలు దక్కించుకొంటాము. ప్రభుత్వంలోకి వచ్చి ప్రజాపక్షం వహించాలంటే పొత్తు ద్వారా అడుగులు వేయాల్సిందే. అందుకే తెలుగుదేశంతో పొత్తు పెట్టుకున్నాం. భాగస్వామ్య పక్షంతో గౌరవం ఇచ్చిపుచ్చుకుందాం. అలాగే ప్రజల కోసం పని చేయకుండా, ఎన్నికల సమయంలో పకడ్బందీగా వ్యూహాలు అనుసరించకుండా గెలిచేద్దామనుకోవడం సాధ్యం కాదు. ఎలక్షనీరింగ్ పై అందరూ ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. నాయకులు, జన సైనికులు, వీర మహిళలు కలసికట్టుగా పని చేద్దాం. పాలనలోకి వస్తున్నామన్నారు. నాదెండ్ల మనోహర్ గామాట్లాడుతూ ప్రతి నియోజకవర్గం నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నాం. ఈ నెల 12వ తేదీ తరవాత సమీక్షలు ఉంటాయి. పొత్తులో ఉన్న టీడీపీతో సంయుక్తంగా చేసే కార్యక్రమాలను క్షేత్ర స్థాయి వరకూ చేపట్టాలి. అదే సమయంలో మన పార్టీ కార్యక్రమాలను బలంగా ముందుకు తీసుకువెళ్లాలి. ఉత్తరాంధ్రకు సంబంధించి ఈ ప్రభుత్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రభావశీలంగా ప్రజల్లోకి తెలియచేయాలన్నారు. ఈ సమావేశంలో పి.ఏ.సి. సభ్యుడు కోన తాతారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు టి.శివశంకర్, బొలిశెట్టి సత్య, విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేశ్ బాబు, అధికార ప్రతినిధులు సుందరపు విజయ్ కుమార్, పరుచూరి భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ బాస్ ఎవరు?

● రేసులో అయిదుగురు ● రాజీవ్ రతన్, సి వి ఆనంద్, జితేంద్ర, అంజనీ కుమార్,రవిగుప్త

● పోలీస్ శాఖ ప్రక్షాళన కు రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్ణయం







తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖ ప్రక్షాళన కు సి ఎం రేవంత్ రెడ్డి, హోం శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కంట్రోల్ లో ఉండటం తో పాటు ప్రజల పక్షాన ప్రజలకు రక్షణ గా పోలీస్ శాఖ ఉండేలా అధికారులు నియామకం చేయాలని ఆ దిశగా కసరత్తు ప్రారంభించారు. దీనిలో భాగంగా డి జీ పి నుంచి ఎస్ ఐ ల వరకు భారీగా బదిలీలు చేయ-ంబోతున్నారు. గత ప్రభుత్వ పాలనలో సమర్థులు, నిజాయితీ గా వున్న అధికారుల్ని లూప్ లైన్ లో ఉంచడంతో ఏళ్ళ తరబడి ప్రజల కు సేవలు అందించలేకపోయారు. నిభందనలు... అర్హతలు... క్రమశిక్షణ... ప్రజా సేవ చేయాలన్న తపన వున్న అధికారులకు ప్రాధాన్యం వున్న పోస్టింగ్ లు వేయాలన్న ఆలోచన లో నూతన ప్రభుత్వం ఉంది. పోలీస్ శాఖతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ బాస్ ఎవరన్న విషయం చర్చనీయాంసం అయింది.

**రేసులో అయిదుగురు...** డి జీ పి రేసులో అయిదుగురు ఐ పి ఎస్ అధికారులు వున్నారు. గత ప్రభుత్వం లో నియమించిన అంజనీకుమార్ ఎన్నికల కోడ్ ఉండగా రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు చెప్పేందుకు వెళ్లడంతో ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసింది. త్వరలో సస్పెన్షన్ ఎత్తి వేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విధులు నిర్వహణ లో అంజనీకుమార్ కు గుడ్ రికార్డ్ ఉంది. అలాగే సి వి ఆనంద్ కు సక్సెస్ ఫుల్ అధికారిగా, ప్లానింగ్ వున్న అధికారిగా, గుడ్ రికార్డ్ తో పాటు హోం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పరిచయం ఉంది. హౌసింగ్ కార్పొరేషన్ లో వున్న రాజీవ్ రతన్, మరో ఐ పి ఎస్ అధికారి జితేంద్ర ల ఢిల్లీ స్థాయి లాబీయింగ్ నడిస్తే వీరిలో ఒకరికి ఛాన్స్ ఉంది. ఎన్నికల కమిషన్ నియమించిన ప్రస్తుత డి జీ పి రవి గుప్త వైపు రేవంత్ రెడ్డి, హోం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా ఉండొచ్చన్న చర్చ నడుస్తోంది. కొత్త ప్రభుత్వం పోలీస్ బాస్ నియామకం లో తీసుకునే నిర్ణయం మీద రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డి జీ పి ఎంపిక తర్వాత ఎస్పీ ల బదిలీలు నిర్వహించే ఛాన్స్ ఉంది. పోలీస్ శాఖ ప్రక్షాళన లో రేవంత్, ఉత్తమ్ మార్క్ చూపించే అవకాశం ఉంది. ఇప్పటికే జిల్లా ఎస్పీ, పోలీస్ కమీషనర్ లు పోస్టింగ్ లు కోసం లాబీయింగ్ ప్రారంభించారని తెలుస్తోంది.

**-రవికుమార్**

# తప్పుడు డిక్లరేషన్ ఇచ్చే వారిపై కేసులు నమోదు చేయండి

● ఏపీలో డూప్లికేట్, డబుల్ ఓటుపై జిల్లా కలెక్టర్లకు ఏపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముకేష్ కుమార్ మీనా కీలక ఆదేశాలు



**అమరావతి,కలంకౌంటర్ :** ఏపీలో డూప్లికేట్ ఓటు, డబుల్ ఓటుపై ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో ఉన్నవారికి ఏపీలోనూ ఓట్లున్నాయని ఈసీకి ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఈసీ అప్రమత్తం అయింది. డూప్లికేట్, డబుల్ ఓటు ఉన్నవారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ఏపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)ముకేష్ కుమార్ మీనా కీలక ఆదేశాలు జారీ చేశారు. ఒక వ్యక్తికి ఒకే నియోజకవర్గం, ఒకే రాష్ట్రంలో ఓటు ఉండాలి. ఒక వ్యక్తికి ఒకటికన్నా ఎక్కువ చోట్ల ఓటు కలిగి ఉండటం నిబంధనలకు విరుద్ధం. కొత్తగా ఓటు నమోదు చేసుకునేవారు వేరే ఎక్కడా ఓటు లేదని డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. తప్పుడు డిక్లరేషన్ ఇచ్చే వారిపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్లకు సీఈవో ఆదేశాలు జారీ చేశారు.




# విజయవాడ పశ్చిమ నియోజవర్గంలో టీడీపీ చేరిన ముస్లిం సోదరులు





**ఉండవల్లి,కలంకౌంటర్ :** మాజీ ఎమ్మెల్యే జలీన్ ఖాన్ ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన పలువురు ముస్లిం మైనార్టీ వర్గ స్థానిక నేతలు శుక్రవారం ఉదయం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. ఉండవల్లిలోని తన నివాసంలో వారికి పార్టీ కండువాలు కప్పి చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు.

# రైతుల కష్టాలు జగన్ రెడ్డికి పట్టవా?

● తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన దృశ్యాలు









**వేమూరు నియోజకవర్గం అమర్తలూరు, కలంకౌంటర్ :** తుఫాన్ తో పంట నష్టపోయి రైతులు కన్నీరు పెడుతుంటే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బాధ్యతరాహిత్యంగా వ్యవహరించటం సిగ్గుచేటని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరులో మిచౌంగ్ తుఫాన్ తో నష్టపోయిన పంటపొలాలను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.... తెనాలి నియోజకవర్గంలో వరి, అరటి, మినుము, పెసలు వంటి పంటలు దెబ్బతిన్నాయి. 30 వేల ఎకరాల్లో 80 శాతం పంట నష్టం జరిగింది. వేమూరు నియోజకవర్గంలో 90 వేల ఎకరాల్లో పంట సాగుచేస్తే 90 శాతం పంట నష్టపోయారు. వరి అంతా నేలకొరిగింది. ఎకరాకు రూ. 50 వేలు ఖర్చు చేశారు, ప్రతి రైతు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. రైతులు ఎవరూ కోలుకునే పరిస్థితి లేదు. టీడీపీ హయాంలో ఎప్పటికప్పుడు పంటకాలువల్లో పూడిక తీశాం. కానీ నేడు ఎక్కడైనా పంటకాలువల్లో పూడిక తీశారా? డ్రెయిన్స్ శుభ్రం చేశారా? మురుగునీరు పొలాల్లోకి వెళ్లి పొలాలు మునిగిపోతున్నాయి. జూలైలో మీరంతా నారు మళ్లు వేశారు, కానీ ప్రభుత్వం నీళ్లివ్వకపోయిన కష్టపడి పంట నిలుపుకున్నారు చేతికొచ్చిన పంట తుఫాన్ దాటికి నేలపాలయ్యింది. జగన్ రెడ్డికి బంగాళ దుంపలకు, ఉల్లిగడ్డలకు తేడా తెలియదు. పొటాటో అంటే ఏంటని రైతుల్ని అడుగుతున్నారు. ఇంత కంటే దారుణం ఏమైనా ఉందా? జగన్ రెడ్డికి తప్పుడు పనులు చేయటం తప్ప ఇంకేం తెలియదు. రేపల్లెలో లక్ష ఎకరాల్లో పంట సాగు చేస్తే 60 వేల ఎకరాల్లో నష్టం జరిగింది. బాపట్లలో 45 వేల ఎకరాలు సాగు చేస్తే 45 వేల ఎకరాలు నష్టపోయింది. ఒక్క ఈ ప్రాంతంలోనే ఇన్ని వేల ఎకరాల్లో నష్టం వాటిల్లిందంటే ఇక రాష్ట్రం మొత్తం ఎన్ని లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లివుంటుంది? హుధ్ హుధ్ తుఫాన్ సమయంలో తుఫాన్ కంటే ముందుగా నేను విశాఖ వెళ్లి అక్కడి ఉండి పరిస్థితులు చక్కదిద్దా. నాలుగున్నరేళ్ల నుంచి పంట కాలువలు బాగుచెయ్యకుండా తవ్వకుండా ఏం చేస్తున్నారు? పంట కాలువలు తవ్వితే నేడు రైతులు నష్టపోయేవారా? నాలుగున్నరేళ్లలో ఒక్క రోడ్డు అయినా వేశా రా? ఫసల్ భీమాను నిర్వీర్యం చేశారు. ప్రతి సంవత్సరం భీమా ఇస్తున్నామంటున్నారు. మీలో ఎవరికైనా ఆ డబ్బులు వచ్చాయా? విపత్తులు వచ్చినపుడే ప్రభుత్వ పనితనం బయటపడుతుంది. మిచౌంగ్ తుఫాన్ తో వైసీపీ చేతకాని తనం బయటపడింది. తుఫాన్ వస్తుందని తెలిసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోలేదు. రైతులకు గోనె సంచులు కూడా ఇవ్వలేదు, నేడు నేనొస్తున్నానని తెలిసి చిరిగిపోయిన సంచులు ఇస్తున్నారు. నేను పర్యటనకు వస్తున్నానని తెలిసే ముఖ్యమంత్రి ఇవ్వాళ బయటకొచ్చారు. ప్రతిపక్షం కంటే అధికార పక్షం భాధ్యతాయుతంగా ఉండాలి. కానీ ముఖ్యమంత్రి బాధ్యతాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. టీడీపీ హయాంలో వరికి నష్టపరిహారం హెక్టారుకు రూ. 20 వేలిస్తే నేడు రూ. 15 వేలకు తగ్గించారు. ఎరువు ధరలు, ట్రాక్టర్ ఖర్చులు పెరిగాయి. హెక్టారుకు రూ. 30 నుంచి రూ. 40 వేలివ్వాలి. ఈ ముఖ్యమంత్రి ఇవ్వకపోతే మరో 3 నెలల్లో టీడీపీ ప్రభుత్వం వస్తుంది. నష్టపోయిన వారందరినీ ఆదుకుంటాం. ప్రజల్లో చైతన్యం రావాలి, ఈ ప్రభుత్వాన్ని నిలదీయాలి. టీడీపీ హయాంలో ఆక్వా కల్చర్ కి రూ. 30 వేలు ఇస్తే దాన్ని రూ. 8200 తగ్గించారు. కనీసం రూ. 50 వేలివ్వాలి. నాడు చనిపోయిన వారికి మేం ఇచ్చిన రూ. 5 లక్షలే ఇస్తున్నారు. మేం ఉంటే రూ. 10 లక్షలు ఇచ్చే వాళ్లం. గాయపడిన వారికి రూ. 1 లక్ష ఇచ్చాం, కానీ వీళ్లు రూ. 12,500 ఇస్తున్నారు. దాన్ని రూ. 2 లక్షలకు పెంచాలి. ఇల్లు కూలిపోతే రూ. 4 లక్షలతో కొత్త ఇళ్లు కట్టించాం. కానీ నేడు రూ. 1 లక్షా 80 వేలిచ్చి చేతులు దులుపుకున్నారు. రూ. 1 లక్ష ఇచ్చి ఉచితంగా ఇల్లు కట్టించాలి. దెబ్బతిన్న ఇళ్లకు నాడు రూ. 10 వేలిస్తే నేడు రూ. 5200 తగ్గించారు. దాన్ని రూ. 20 వేలకు పెంచాలి. పశువుల షెడ్డుకు నాడు రూ. 10 వేలిస్తే నేడు రూ. 2 వేలిస్తున్నారు. దాన్ని రూ. 20 వేలకు పెంచాలి. అరటికి మేం రూ. 30 వేలిస్తే నేడు రూ. 20 వేలిస్తున్నారు, 40 వేలివ్వాలి. పత్తికి రూ. 15 వేలిచ్చాం దాన్ని తీసేవారు రూ. 25 వేలివ్వాలి. మిరపకు మేం రూ. 15 వేలిస్తే వీళ్లు దాన్ని తీసేశారు. రూ. 50 వేలివ్వాలి. నాడు వేరు శనగకు రూ. 15 వేలు ఇస్తే నేడు అవే ఇస్తున్నారు రూ. 25 వేలకు పెంచాలి. జొన్నకు రూ.10 వేలిస్తే రూ. 6500 తగ్గించారు. మొక్కజొన్నకు రూ. 15 వేలు ఇస్తే నేడూ రూ.15 వేలే ఇస్తున్నారు. జీడిపంటకు రూ. 30 వేలిస్తే రూ. 20 వేలకు తగ్గించారు, రూ. 50 వేలకు పెంచాలి. మేం కొబ్బరి చెట్టుకు రూ. 1500 ఇస్తే నేడు రూ. 1000 తగ్గించారు. రూ. 3 వేలివ్వాలి. మామిడికి ఎకరాకు రూ. 30 వేలిస్తే రూ. 20 వేలు చేశారు, రూ. 40 వేలివ్వాలి. ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు రూ 10 వేలిస్తే నేడు వీళ్లు ఇవ్వడం లేదు. దాన్ని రూ. 20 వేలకు పెంచాలి. మరణించిన ఆవుకు నాడు రూ. 30 వేలిస్తే నేడు తగ్గించారు. రూ. 40 వేలివ్వాలి. గొర్రెలకు మేకలకు రూ. 3 వేలు ఇస్తున్నారు రూ. 6 వేలు చేయాలి. తోపుడు బండ్లకు రూ. 10 వేలిస్తే రూ. 5 వేలు చేశారు. దెబ్బతిన్న పడవులకు రూ. 1 లక్ష ఇస్తే దాన్ని వీళ్లు తగ్గించారు. నాడు మేం దెబ్బతిన్న వలకు రూ. 10 వేలిస్తే నేడు రూ. 2,100 ఇస్తున్నారు, దాన్ని రూ. 25 వేలకు పెంచాలి. నేడు జగన్ రెడ్డి బాధితులకు 25 కేజీల బియ్యం ఇచ్చామంటున్నారు. ఆ 25 కేజీల బియ్యంతో జీవితాలు బాగుపడతాయా? టీడీపీ హయాంలో నేత కార్మికులు, మత్స్య కార్మికు లకు 50 కేజీల బియ్యం ఇవ్వటంతో పాటు ఖర్చులకు రూ. 5 వేలి చ్చాం. కానీ నేడు రూ. 2,500 ఇస్తారంట. వైసీపీ ప్రభుత్వం పేదల్ని అన్ని విధాల ఇబ్బందులకు గురి చేస్తోంది. నాకు భాద, ఆవేదన ఉంది కానీ తిట్టాలంటే మనసు రావటం లేదు. ఎన్ని సార్లు చెప్పినా జగన్ రెడ్డికి అర్థం కాదు. తుఫాన్ వచ్చి ఇన్నిరోజులయ్యింది ప్రభుత్వం నుంచి మీకేమైనా సాయం అందిందా? ప్రభుత్వానికి బాధ్యత లేదా? రైతులు, కౌలు రైతులు పేదలు అందరూ తీవ్రంగా నష్టపోయారు. ఈ ప్రభుత్వా న్ని నిలదీయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. హుద్ హుద్ తుఫాన్ సమయంలో కేంద్రంతో మాట్లాడి రెండోరోజు ప్రధానిని రప్పించాను. కేంద్రం కొంత సాయం అందించింది. కానీ నేడు ఈ ప్రభుత్వం కనీసం కేంద్ర బృందాన్ని కూడా పిలువలేదు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే కేసులు పెడతారని మౌనంగా ఉండొద్దు. అధర్మపాలనపై ధర్మంగా పోరాడుదాం. మీరు నాపైన చూపించిన అభిమానాన్ని మర్చిపోను, మీరుణం తీర్చుకుంటా. మీ అందరి సహకారంతో రాష్ట్రాన్ని గాడిలో పెడతానని చంద్రబాబు నాయుడు అన్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com